మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 43
పేజీలు : 4

శనివారం
30.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## వరద తగ్గినా...

# బురద పట్టుకుంది







- కామారెడ్డిలో బోరుమంటున్నబాధితులు
- వరద నుంచి మాత్రం ఉపశమనం

**టీ మీడియా, ఆగస్టు 29, కామారెడ్డి :** రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వరద చేరి ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ భారీ వర్షంతో కామారెడ్డి పట్టణం పూర్తిగా కకావికలం అయ్యింది. బుధవారం కురిసిన కుంభవృష్టి శాంతించడంతో బాధితులు కొంత ఉపశమనం పొందారు. దానినుంచి తేరుకున్న బాధితులు పునరావాస కేంద్రాలను వీడి ఇప్పుడిప్పుడే తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. ఇళ్లల్లో కూరుకుపోయిన బురదును చూసి బాధితులు ఆశ్యర్యపోయారు. పేరుకుపోయిన బురదను, పాడైన నిత్యావసర సరుకులను, ఎలక్ట్రానిక్? వస్తువులను చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వమే తమని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

### బురదతో దర్శనమిస్తున్న కాలనీలు

కామారెడ్డి పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో కుండపోత వర్షం కురవడంతో నీటమునిగిన జీఆర్?కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలు వరద నుంచి బయటపడ్డాయి. అయితే బురదతో దర్శనమిస్తున్నాయి. రెండ రోజులుగా పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులు ఇళ్లకు చేరుకుని బురదను చూసి బోరుమంటున్నారు. వారి నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నీచరు, పుస్తకాలు బురదతో నిండిపోయాయి. ట్యాంకర్ల్లు, పెద్దవాగు నుంచి మోటర్లతో ఇళ్లలోని బురదను తొలగిస్తున్నారు. ఎన్?డీఆర్?ఎఫ్?, ఎస్?డీఆర్?ఎఫ్? బృందాలు బాధితులకు సహకరిస్తున్నాయి.

### ట్యాంకర్లు రావడంలేదు

జీఆర్ కాలనీలోకి ట్యాంకర్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. కనీసం మున్సిపాలిటీ సిబ్బందైనా వచ్చి చెత్తను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కామారెడ్డి పెద్దచెరువు ఎగువన ఉన్న తిమ్మపల్లి చెరువు గట్టు తెగడంతో పెద్దవాగుకు వరద భారీగా పోటెత్తిందని బాధితులు చెబుతున్నారు. పెద్దవాగు పరివాహక ప్రాంతం కబ్జాకు గురికావడం కూడా వరద పోటెత్తడానికి కారణమని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కనీసం మున్సిపాలిటీ వారు వచ్చి చెత్తను తీసుకువెళ్లినా ఈ ప్రాంతం కొంత శుభ్రపడుతుంది. అయితే వారూ రావటంలేదు. తినడానికి తిండిలేక,



తాగటానికి నీరు లేరు లేక అవస్థలు పడుతున్నాము. మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావటం లేదు. వర్షం వచ్చే సమయంలో కూడా వాగు సాధారణంగా ఉండేది. అయితే ఒక్కసారిగా వరద వచ్చేయడంతో బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మా ఇళ్లలో అన్నీ వస్తువులూ పాడైపోయాయి. మాకు సాయం కూడా ఆలస్యంగా అందింది. ప్రభుత్వం ఇకనైనా వరదలు వచ్చే సమయంలో తగిన చర్యలు తీసుకోవాలి." – స్థానికులు


### కొట్టుకుపోయిన వాహనాలు

పెద్దవాగు ఉధృతితో హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన కార్లు కొట్టుకుపోయాయి. కాలువ పక్కనే వినాయక విగ్రహాలు తయారు చేసి అమ్మడానికి సిద్ధంగా ఉంచగా అవి కూడా వరద విలయానికి నామరూపాలు లేకుండా పోయాయి. కామారెడ్డి – సిరిసిల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది. రాజీవ్‌పార్కు ఎదురుగా నాలా ధ్వంసం కావడంతో వాహనాలు రాకపోకలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏ అధికారి వచ్చి సహాయకచర్యలు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు.

### రహదారులు పునరుద్ధరించడంతో రాకపోకలు

భారీగా వర్షాల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు నేషనల్? హైవేపై భారీగా ట్రాఫిక్? జామ్? అయ్యింది. రోడ్డు కోతకు గురికావడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఫలితంగా గురువారం హైదరాబాద్? నగరం నుంచి ఆదిలాబాద్? వైపు వెళుతున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఇలాంటి పరిస్థితి నెలకొంది. సదాశివనగర్? మండలం నుంచి భిక్కనూర్? టోల్?గేట్? వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర దారిపొడవునా వాహనాలు నిలిచిపోయాయి. కాగా ప్రస్తుతం కామారెడ్డి – హైదరాబాద్ రహదారిలో రాకపోకలను పునరుద్ధరించడంతో వాహనాలు సాఫీగా సాగిపోతున్నాయి. కామారెడ్డి – సిరిసిల్ల మార్గంలో రహదారుల మరమ్మతులు కొనసాగుతున్నాయి.




## బిహార్‌లో మూడు లక్షల మందికి

# ఈసీ నోటీసులు..

**టి మీడియా, ఆగస్టు 29 , ఢిల్లీ బ్యూరో :**




ముసాయిదా ఓటర్ జాబితాలో అవకతవకలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ బిహార్‌లోని సుమారు మూడు లక్షల మందికి నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. ఈ మేరకు ఈసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేలో (ఎస్ఐఆర్) భాగంగా ఈ నోటీసులను జారీ చేశారు. నోటీసులు అందుకున్న ఏడు రోజుల లోపు ప్రజలు సంబంధిత ఈసీ అధికారి ముందు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ముసాయిదా ఓటర్ జాబితాలో తమ పేరు చేర్చుకునేందుకు జనాలు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో అభ్యంతరాలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మూడు లక్షల మంది తమంతట తాముగా ముసాయిదా ఓటర్ జాబితాలో పేరును నమోదు చేసుకున్నారు. అయితే, డాక్యుమెంట్స్ తనిఖీల సందర్భంగా కొన్ని అనుమానాస్పద విషయాలు కనిపించాయి. ఈ క్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించగా అనుమానాలు బలపడ్డాయి. వీరు బంగ్లాదేశ్, మయాన్మార్, నేపాల్ నుంచి వలసొచ్చి ఉండొచ్చనే అనుమానం ఉంది' అని సంబంధిత అధికారి ఒకరు జాతీయ మీడియాకు తెలిపారు. తూర్పు చంపారన్, పశ్చిమ చంపారన్, మధుబని, కిషన్‌గంజ్, అరేరియా, పూర్నియా, కథీహార్, సుపోల్ జిల్లాల్లోని అనుమానాస్పద ఓటర్లకు ఈ నోటీసులను జారీ చేశారు.

అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ జిల్లాల్లో అక్రమ వలసల అంశం ఎప్పటి నుంచో రాజకీయంగా కాక రేపుతోంది. ఈ ప్రాంతంలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా వలసొచ్చారని బీజేపీ

మిగతా4లో..

## 794 ప్రాంతాల్లో... 1,039 కి.మీ దెబ్బతిన్న రోడ్లు

- దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులు
- పునరుద్ధరణకు అవసరం కానున్న రూ.1,157 కోట్లు

**టి మీడియా, ఆగస్టు 29,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో భారీ వర్షాలకు పలుచోట్ల రహదారులు అతలాకుతులమయ్యాయి. ముఖ్యంగా కామారెడ్డి, నిజామాబాద్, మెదక్? జిల్లాల్లో భారీగా రోడ్లు, వంతెనలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఆదిలాబాద్?, నిర్మల్?, కుమురం భీం, యాదాద్రి భువనగిరి, సిరిసిల్ల, ఖమ్మం జిల్లాల్లోనూ రహదారులు పాడయ్యాయి.తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి 794 ప్రాంతాల్లో మొత్తం 1,039 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. 305 ప్రాంతాల్లో రోడ్లపై ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. 206 కల్వర్టులు, కాజ్?వేలు దెబ్బతిన్నాయి. 31 ప్రాంతాల్లో రోడ్లకు గండ్లు పడ్డాయి. ఈ రహదారి పనులు పూర్తి చేయడం కోసం రూ.1,157.46 కోట్లు అవసరమని ఆర్ ?అండ్ ?బీ వర్గాలు తెలిపాయి. తాత్కాలిక మరమ్మతులకు రూ.53.76 కోట్లు అవసరమని పేర్కొన్నాయి.



**ఎక్కడికక్కడే**

కామారెడ్డి జిల్లాలో 20, మెదక్? జిల్లాలో 18 ప్రాంతాల్లో భారీగా రోడ్లు, కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయి. కామారెడ్డి డివిజన్?లో 53 ప్రాంతాల్లో 65 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నాయి. 27 వంతెనలు, కల్వర్టులు పాడయ్యాయి. మెదక్?లో 33 ప్రాంతాల్లో 53 కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. మరో 12 చోట్ల వంతెనలు, కల్వర్టులు పాడయ్యాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి డివిజన్‌లో 45 ప్రాంతాల్లో 85 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ డివిజన్‌లో 63 ప్రాంతాల్లో, ఆదిలాబాద్‌లో 46 ప్రాంతాల్లో రోడ్లు పాడయ్యాయి.

**నిలిచిన రాకపోకలు**

ఎన్‌హెచ్–44 రహదారి పలుచోట్ల దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లే భారీ వాహనాలను సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా మళ్లిస్తున్నారు.రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డిలో రహదారి దెబ్బతిన్న కారణంగా ఆదిలాబాద్? నుంచి కామారెడ్డి మీదుగా వెళ్లే రహదారులను నిర్మల్ సమీపం నుంచి హైదరాబాద్?కు దారి మళ్లిస్తున్నారు. కొండాపూర్ వంతెన నుంచి ఎడమవైపునకు తిరిగి మామడ, ఖానాపూర్?మెట్?, జగిత్యాల, కరీంనగర్? మీదుగా దారి మళ్లింపు చేశారు.మేడ్చల్?– రామాయంపేట– కామారెడ్డి– డిచ్?పల్లి రోడ్డు మార్గంలో రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలిగింది. కామారెడ్డి జిల్లాలో బీబీపేట నుంచి కామారెడ్డికి వెళ్లే మార్గంలో వరద నీటికి వంతెన కొట్టుకుపోవడంతో భారీగా రాకపోకలు నిలిచిపోయాయి.కామారెడ్డి–ఎల్లారెడ్డి వెళ్లే లక్ష్మాపూర్ వద్ద రోడ్డు కోతకు గురైంది. క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు పడ్డాయి.మెదక్–బోధన్ ప్రధాన రహదారిపై హైలెవల్ వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా ఇవాళ అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

మిగతా 4లో..

## నేటినుండి అసెంబ్లీ సమావేశాలు

### భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**టి మీడియా, ఆగస్టు 29 ,హైదరాబాద్ :**



నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ డా.వి. నరసింహా చార్యులు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)– రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)– శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా ఆర్డర్)– విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రేపటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి.

గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని

మిగతా 4లో..

# బల్దియాలో ఇంటి దొంగ

- ఆడిట్‌లో తేలిన ఆస్తిపన్ను అక్రమాలు
- చందానగర్ సీఎస్‌సీలో రూ.56 లక్షలు మాయం

**టి మీడియా, ఆగస్టు 29,హైదరాబాద్ బ్యూరో :**

బల్దియాలో ఇంటి దొంగలున్నారని మరోసారి తేలింది. ఉన్నతాధికారుల కళ్లుగప్పి చందానగర్? సర్కిల్?లోని పౌర సేవా సరఫరా ఉద్యోగిని రూ.56 లక్షలు కాజేసింది. ఆడిట్? అధికారులు గుర్తించడంతో ఒక్కరోజు వ్యవధిలోనే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. అయితే అంతా ఒకేసారి చెల్లించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడే కాదు ఇతర సర్కిళ్లలోని పౌర సేవా కేంద్రాల్లోనూ ఈ తరహా దోపిడీలు చోటుచేసుకుంటున్నాయి. నోటరీ స్థలాలకు ఇంటి నంబర్లు ఇవ్వడం, ఆస్తిపన్ను మొండి బకాయిలను మాఫీ చేసే పథకాలు, ఇతరత్రా కార్యక్రమాల్లో భాగంగా పౌరులు చెల్లించే పన్నులు, రుసుములను సీఎస్‌సీ కేంద్రాల్లో ఉద్యోగులు మాయం చేస్తున్నారు. బల్దియా ఖజానాలో జమ కావాల్సిన నిధులతో జేబులో నింపుకొంటున్నారు.

**వ్యాపార భవనాలను ఇళ్లుగా చూపుతూ**

సూపర్ స్ట్రక్చర్స్, వీఎల్‌టీ రూపంలో వచ్చే ఆదాయాన్ని కొందరు అధికారులు, సిబ్బంది మింగేస్తున్నారు. ఏటా రూ.10 కోట్లతో జేబు నింపుకొంటున్నారని అంచనా. ఆస్తిపన్ను బకాయిలో సగం చెల్లిస్తే మొత్తం మాఫీ చేస్తామంటూ కొందరు వసూళ్లకు తెరలేపారు. మరికొందరు వాస్తవ విస్తీర్ణాన్ని తగ్గించి పన్ను విలువను తక్కువ చేసి వారి దగ్గరి నుంచి దోచుకుంటున్నారు. అనుమతి లేకుండా కట్టే అదనపు అంతస్తులు, అపార్ట్‌మెంట్లకు నామమాత్రపు పన్ను వేస్తున్నారు. వ్యాపార భవనాలను ఇళ్లుగా చూపుతున్నారు. నోటరీ పత్రాలతో క్రయవిక్రయాలు జరిగే వందలాది కాలనీల్లో జారీ అవుతోన్న ఇంటి నంబర్లే నిదర్శనం. ఇటీవల మూసాపేట, అల్వాల్ సర్కిళ్లలోనూ నకిలీ ఇంటి నంబర్ల ఘటనలు వెలుగు చుశాయి. వాటన్నింటినీ నియంత్రిస్తే ఆదాయం పెరుగుతుంది.జీహెచ్ఎంసీ మూడేళ్ల కిందట ఆస్తిపన్ను చెల్లింపును నగదు రహితం చేసింది గానీ జీవో 299 ద్వారా సూపర్ స్ట్రక్చర్స్ (నోటరీ స్థలాలు, అనుమతి లేని నిర్మాణాలు, అదనపు అంతస్తులు)కు ఆస్తిపన్ను మదించే ప్రక్రియను, ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ) వసూళ్లను అందులో చేర్చలేదు. అదే అదనుగా బల్దియా సిబ్బంది, అవినీతి అధికారులు రెచ్చిపోతున్నారు. సర్వేల పేరుతో కనిపించిన ప్రతి ఇంటికి నోటీసు ఇవ్వడం, పన్ను కట్టలేదని, ఇంటి నంబర్లు లేవని యజమానులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. వారి నుంచి మూడేళ్ల కాలానికి పన్ను వసూలు చేస్తున్నారు. కొందరు నిబంధనల ప్రకారం పన్ను మదింపు చేస్తున్నారు. మరికొందరు పన్ను మదింపును వసూళ్లకు వాడుకుంటున్నారు. సీఎస్‌సీ కేంద్రాల్లో పన్ను చెల్లించినట్టు రసీదులు సృష్టించి, వాటితో పన్ను మదింపును చేస్తున్నారు. చందానగర్‌లో వెలుగు చూసిన ఉదంతం ఈ కోవలోనిదే.



**సీఎస్‌సీ కేంద్రంల్లోనూ**

ఇటీవల సీఎస్‌సీ కేంద్రం లావాదేవీలను ఆడిట్ చేసిన అధికారి తన ఇంటికి సంబంధించిన లావాదేవీ కనిపించకపోవడంతో కంగుతిన్నారు. లోతుగా విచారణ చేయగా దాదాపు 250కిపైగా ఇంటి నంబర్లకు సంబంధించిన రూ.56 లక్షల పన్ను జీహెచ్ఎంసీ ఖాతాలో జమ కానట్లు తేలింది. గత ఉపకమిషనర్ హయాంలో నకిలీ ఇంటి నెంబర్ల జారీ పెద్దఎత్తున జరిగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆయన బదిలీ అవడంతో అవకతవకలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయని, ఇతర సర్కిళ్లలోని సీఎస్‌సీ కేంద్రంల్లోనూ ఆడిట్ చేసి, 2020 నుంచి జరిగిన లావాదేవీలను పరిశీలించాల్సి ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ స్పందించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిని 15 ఏళ్లుగా పనిచేస్తోందని తెలిపారు. ఏం జరిగిందో తెలుసుకునేందుకు విచారణ చేపట్టామని, నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ బస్సు దగ్ధం

- ప్రయాణికులంతా సేఫ్

**టి మీడియా, ఆగస్టు 29,విశాఖపట్నం బ్యూరో:**



విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. ప్రయాణికులతో కూర్మన్నపాలెం నుంచి విజయనగరానికి వెళ్తుండగా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని శాంతిపురం వద్దకు రాగానే ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. ముందుగా పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేశారు. ప్రయాణికులందర్నీ దించేశారు. మంటలు వ్యాపించి అందరూ చూస్తుండగానే బస్సు కాలిపోయింది. పెట్రోల్ బంక్ పక్కనే ఉండటంతో అందరూ ఆందోళనకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.ప్రయాణికులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదు: ప్రయాణికులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదు ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు తెలిపారు. బస్సు సిబ్బంది వెంటనే గుర్తించి అప్రమత్తం చేశారని, ప్రమాదంపై విచారణ చేయిస్తున్నామని అన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రమాదస్థలికి చేరుకుని పరిశీలించారు.

# రజకుల బతుకులతో చెలగాటమా?

- హామీలను పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

**టీ మీడియా,ఆగస్టు 29, మంచిర్యాలబ్యూరో :**



మంచిర్యాల కార్పొరేషన్ నస్పూర్ పరిధిలో సింగపూర్,తాళ్లపల్లి రజకుల సమస్యల గురించి సం.రాలు గడిచిపోయిన నేటికీ యాజమాన్యం పట్టించుకోలేదు.సింగరేణి సంస్థ అవసరం నిమిత్తం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది.కానీ నేటికీ కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం మూలంగా రజకుల బ్రతుకులు ఆగమైనాయి.గతంలో ప్రభుత్వం రజకుల కోసం దోబీ ఘాట్ నిర్మించగ వాటిని సింగరేణి సంస్థ కూల్చివేసింది.రెండు గ్రామాల రజకుల భూములను తీసుకోవడం జరిగింది.ఇప్పటికీ కొంతమంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడ రానివారున్నారు.సింగపూర్ లోని దోబిఘాట్ ను ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కూల్చివేయడం జరిగింది. ఓపెన్ కాస్ట్ వలన కులవృత్తులు దెబ్బతిన్నాయి. జీవనోపాధి లేక నష్టపోవడం జరిగింది. చెరువులు కూడా పనికిరాకుండా దెబ్బతిన్నాయని. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రానివారికి నష్టపరిహారం చెల్లించి, రజక కమ్యూనిటీ హాల్,మడేలయ్య గుడిని దోబీ ఘాటుకు ఎలాంటి నష్టపరిహారం కూడా సింగరేణి చెల్లించలేదు.కొంతమందికి జీవో డబ్బులు,ప్లాట్లు కూడా రాని పరిస్థితి ఉన్నది.కానీ ప్రభుత్వం ఇచ్చిన దోబీ ఘాటును కూడా సింగరేణి యాజమాన్యం నిర్మించలేకపోయింది. రజక కమ్యూనిటీ హాలు,దోబీగాట్, మడేలయ్య గుడిని నిర్మించి, నష్టపోయిన రజకులకు పరిహారం చెల్లించి,రజక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.లేకుంటే ఉద్యమాలు చెయ్యడం జరుగుతుందని శుక్రవారం వారు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్కే చందర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు,పాయిరాల రాములు జిల్లా కార్యదర్శి, నడిగోడ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు,బి జోన్ పట్టణ ప్రెసిడెంట్,గంగరాజుల రాంచందర్ మందమర్రి పట్టణ ప్రెసిడెంట్ కొండపర్తి రవి గ్రామ కమిటీ అధ్యక్షుడు,నాయకులు కొండపర్తి బాపు,పాయిరాల ఇందుర్,పాయిరాల పుల్లయ్య,కొండపర్తి లచ్చన్న,పాయిరాల సరిత, కొండపర్తి లక్ష్మి,కొండపర్తి మమత,పాయిరాల లక్ష్మి, పాయిరాల సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు29,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి 10వ,14వ వార్డులలో పోచమ్మ ఎస్ సి బస్తిలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి . నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బి నర్సింగ్ రావు, రాహుల్, శ్రీ రాములు, బిక్షపతి, ఈశ్వర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఓట్లను తొలగించేందుకు కాంగ్రెస్ కుట్ర

**టీ మీడియా, ఆగస్టు 29, దేవరకద్ర :**



స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఓటర్ లిస్టు లను పరిశీలించిఅభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలనిమీ మీ గ్రామాలలో ఎన్నికల సంఘం ఇచ్చే కొత్త ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే బిఆర్ఎస్ శ్రేణులు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యంతరాలు ఉంటే మీ మండల అధికారుల దృష్టికి వెంటనే తీసుకుపోవాలి.స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది.ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం. పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. మీ మీ గ్రామాల్లో ఓటర్ లిస్ట్ లో ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాలన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి :**



శుక్రవారం వనపర్తి పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మీరు గెలిపించిన మీ పెద్ద కొడుకు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల క్షేమం కొరకు సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అదే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించిన కమిషనర్

**టీ మీడియా, ఆగస్టు 29,మేడ్చల్:**



దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జనం లో భాగంగా, శుక్రవారం రోజు కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించినా రు స్టాఫ్ అందరికీ సూచనలు ఇచ్చారు. బరంపేట లోని పెద్ద చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించినారు, అదేవిధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, పోచంపల్లి లోని కుడుకుంట చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు ల వద్ద నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం

**టీ మీడియా, ఆగస్టు29,మేడ్చల్:**



100 రోజుల ప్రోగ్రాం లో భాగంగా మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించినారు, దోమలు నిల్వ ఉన్న ప్రాంతాలను , దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలను యాంటీ లార్వా మలేరియా ను స్ప్రే చేయాలి, ఆయిల్ బాల్స్ వేయాలి, కూలర్స్, పూల కుండీలు , పాత టైర్లలు, కొబ్బరి బోండాలలో నీళ్లు నిలువ ఉండకుండా చూడాలి అని అందరికీ వివరించారు, అదేవిధంగా వనమహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి హెూం స్టేట్ మొక్కలను పంపిణీ చేసినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

**టీ మీడియా ఆగస్టు 29 పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీ ఏడో వార్డుకు చెందిన అమరచింత చాకలి రాముడు ఆరోగ్యంతో శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వారి ప్రార్థివదేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...వీరి వెంట మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, మాజీ డైరెక్టర్ రాములు,గుంట్రతి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే విజయరమణారావు

**టీ మీడియా, ఆగస్టు 29, ఓదెల:**



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం రోజున స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెడ్ మాస్టర్ రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజీ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## ఏపీఓని సన్మానించిన అక్కి శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా ఆగస్టు శుక్రవారం 29 పెబ్బేరు :**

నూతనంగా పెబ్బేరు మండలానికి వచ్చిన ఏపీఓ శ్రీనివాసులును సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపురం మండలం నుంచి నూతనంగా పెబ్బేరు మండలానికి వచ్చినశ్రీనివాసులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిరా వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు డైరెక్టర్ రాములు వీరస్వామి అయ్యవారిపల్లి లక్ష్మణ్ కృష్ణ గౌడ్ శ్యాము రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ అర్చన పూజ కార్యక్రమం

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి :**



వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గోదావరిఖని,ఐబి కాలనీలోని గణ నాయక్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ నిర్వహించడం మైనది. ఈ పూజ లో మహిళ లు,కమిటీ సభ్యులు, భక్తులు, అందరు పాల్గొని కుంకుమ పూజా చేయడం జరిగింది.ఈ కార్యక్రమలో నేషనల్ డ్రైక్లినింగ్మా మిడిసతీష్, కమిటీ సభ్యులు జ్యోతి ప్రకాష్, శివ, ప్రభాకర్, విజయేందర్రెడ్డి, సతీష్, విజయ,స్వప్న, మౌనిక, శ్రీలత,కరుణ ,అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎఈ బండి సమ్మయ్య

**టి మీడియా,ఆగస్టు 29,ఎండపల్లి :**



రైతులు ఎప్పుడికప్పుడు విద్యుత్ అధికారుల సూచనలు పాటించాలని ఎఈ బండి సమ్మయ్య అన్నారు.ఎండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షాలు,వేగవంతంగా వీచిన గాలుల కారణంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను విరిగిన విద్యుత్ స్థంబాలను తీసి వేసి నూతన స్థంబాలను అమర్చారు. ఈ సందర్భంగా ఎఈ బండి సమ్మయ్య మాట్లాడుతూ.విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కరెంట్ తీగలు చెడిపోయినవి తీసివేసి కొత్త తీగలను అమారుస్తున్నామని, విద్యుత్ వినియోగ గాదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, అన్నారు.గృహ విద్యుత్ వినియోగదారులు ఇనుప రేకులుగల ఇంటి కి సర్వీస్ వైరు ఉన్నట్లయితే అట్టి వైర్ కు ఏమైనా ఇన్సులేషన్ తేలినట్లయితే వెంటనే గమనించి లైన్మెన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక

**టీ మీడియా, ఆగస్టు29,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు వినాయకుని అన్నదాన, నిమర్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిను ఆహ్వానించిన నియోజకవర్గ ప్రజలు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 200 మంది విద్యార్థినులక జ్వరాలు

- కొత్తకోట గురుకులంలో ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి

**టి మీడియా, ఆగస్టు 29,కొత్తకోట, :**



వనపర్తి జిల్లా కొత్తకోట బాలికల గురుకుల పాఠశాలలో 200 మంది విద్యార్థినులు విషజ్వరాల బారినపడి వారం రోజులుగా చికిత్స పొందతున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికల గురుకుల పాఠశాలలో 600 మందికి పైగా విద్యార్థినులు ఉండగా అందులో 200 మందికి వారం రోజుల కిందట జ్వరాలు వచ్చినట్టు తెలిసింది.ఇద్దరికి టైఫాయిడ్ కాగా అందరికీ వైరల్ ఫివర్ ఉందని, వంద మంది విద్యార్థినులు ఇండ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. బీఆర్ఎస్ నాయకులు.. మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, అయ్యన్న గురుకులానికి చేరుకొని పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా 200 మంది విష జ్వరాలకు గురైతే గుట్టు చప్పుడు కాకుండా చికిత్స చేయిస్తూ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులకు ఏమైనా జరిగితే ప్రిన్సిపాల్‌తోపాటు సిబ్బందే బాధ్యత వహించాలని హెచ్చరించారు. గురుకుల ప్రిన్సిపాల్ మాధవిని వివరణ కోరగా విషజ్వరాలు 60 మందికి మాత్రమే వచ్చాయని చెప్పారు.

## స్పూర్తి ప్రదర్శించిన క్రీడాభిమాని

**టీ మీడియా ,ఆగస్టు 29 ,ఆత్మకూరు :**



ప్రముఖ హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ పేరుపై జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మిని స్టేడియం జాతర మైదానంలో వాలీబాల్ క్రీడాకారులకు దివాకర్ రావు వాళ్ళ నాన్న (స్వర్గీయ బోరింగ్ రామకృష్ణారావు) జ్ఞాపకార్థంగా క్రీడాకారులకు టీ షర్ట్స్ డ్రెస్సులు స్పాన్సర్ చేశాడు . ఇట్టి కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిండిన గడ్డెన్నవాగు ప్రాజెక్టు..

- మూడు గేట్లు ఎత్తివేత



**టి మీడియా, ఆగస్టు 29,నిర్మల్:**

భారీ వర్షాలతో నిర్మల్ జిల్లాలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. దీంతో మూడు గేట్లు ఎత్తి 20,500 క్యూసెక్కుల దిగువకు విడుదల చేస్తున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 358.70 మీటర్లు. ప్రస్తుతం 358.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉన్నది. ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో వాగు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా నిర్మల్ జిల్లాలో రెండు రోజులుగా అతి భారీ వర్షాలు కురిశాయి. బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఆకాశానికి చిల్లు పండిందా అన్నట్లు కురిసింది. జిల్లా సగటు వర్షపాతం 13 సెంటీమీటర్లు కాగా, నిర్మల్ పట్టణంతోపాటు నిర్మల్ మండలంలో అత్యధికంగా 33 సెంటీమీటర్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదైంది. అలాగే జిల్లాలోని అన్ని మండలాల్లో 10 నుంచి 20 సెంటీమీటర్ల వర్షం పడింది. గురువారం తెల్లవారుజాము నుంచి కూడా నిర్మల్ నియోజకవర్గంలో దాదాపు మూడు గంటలపాటు ఏకదాటిగా మళ్లీ వర్షం కురిసింది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే పాత జాతీయ రహదారి నిర్మల్ శివారులో పూర్తిగా కొట్టుకుపోవడంతో మార్గాన్ని మూసివేశారు. బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామం వద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో భైంసా నుంచి నిజామాబాద్ వైపు రాకపోకలు నిలిచిపోయాయి. సారంగాపూర్ మండలంలోని జాం గ్రామం వద్ద నిర్మల్-సారంగాపూర్ ప్రధాన రహదారిపై నుంచి వరదనీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. సోన్ మండలంలోని మాదాపూర్ వద్ద స్వర్ణ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మాదాపూర్, పాక్‌పట్ల, గాంధీనగర్, వెల్మల్ గ్రామలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిర్మల్ శివారులోని సిద్ధాపూర్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో నిర్మల్ నుంచి కౌట్ల(కే), ముజ్గి, తాంశ, సిద్దులకుంట గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. కుంటాల మండలంలోని కల్లూర్ నుంచి అందకూర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఇదే మండలంలో కుంటాల నుంచి అంబకంటి వెళ్లే రోడ్డు కోతకు గురైంది. సారంగాపూర్ మండలంలోని జాం గ్రామ సమీపంలో హైలెవెల్ కాలువకు గండి పడడంతో కాలువ సమీపంలోని పొలాలన్నీ నీట మునిగాయి. లక్ష్మణచాంద మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన పశువుల కాపరి శంకర్‌నాయక్ బుధవారం నుంచి గోదావరి మధ్యలో గల ఓ పాయలో(కుర్రు) చిక్కుకుపోయాడు. ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో దాదాపు 24 గంటల రెస్క్యూ తర్వాత ఎట్టకేలకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం గురువారం మధ్యాహ్నం పశువుల కాపరి శంకర్‌ను పడవలో బయటకు తీసుకొచ్చారు.

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

నిర్మల్ పట్టణంలోని చాలా కాలనీలు నీట మునగడంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రాలేదు. జీఎన్ఆర్ కాలనీలోకి వరద రానున్నదని అధికారులు ముందే హెచ్చరించడంతో కాలనీవాసులు తమ ఇండ్లను ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు. జీఎన్ఆర్ కాలనీతోపాటు, విశ్వనాథ్‌పేట్, సోఫీనగర్, ఇంద్రానగర్, ప్రియదర్శిని నగర్, నటరాజ్‌నగర్ కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. కుంటాల మండల కేంద్రంతోపాటు ఓలా, అందకూర్ గ్రామాల్లో ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ అధికారులు జిల్లాను ఆరేంజ్ జోన్‌గా అలర్ట్ చేయడంతో కలెక్టర్ అభిలాష అభినవ్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

మరో రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇండ్లకే పరిమితం కావాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా ఆస్తినష్టంతోపాటు పంటలకు నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నిర్మల్ మండలం ముజ్గి, తాంశ, చిట్యాల్ మంజులాపూర్ శివారులో దాదాపు 100 ఎకరాల వరకు వరిపంట నీట మునిగినట్లు రైతులు చెబుతున్నారు. అలాగే సోన్ మండలం కడ్తాల్‌లో స్వర్ణ వాగు ఉప్పొంగడంతో పొలాల్లోకి భారీగా వరద నీరు చేరుకున్నది. వరదల్లో చిక్కుకుంటే అత్యవసర సమయంలో 9100577132 నంబరుకు ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.




## స్క్రాప్‌ని పట్టుకున్న సిఐఎస్ఎఫ్ సిబ్బంది

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి :**

ఎన్టీపీసి టౌన్‌షిప్ నుండి ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లే స్క్రాప్ మెటీరియల్‌ల తరలింపు గురించి సిఐ ఎస్ఎఫ్ విజిలెన్స్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. ఎన్టీపీసి టౌన్‌షిప్ ప్రధాన ద్వారం సమీపంలో (సిఐడబ్ల్యూ) క్రైమ్,ఇంటెలిజెన్స్ వింగ్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది. ఎన్టీపీసి టౌన్‌షిప్‌లో భవన నిర్మాణానికి ఉపయోగించే ఇనుప పదార్థాలను అన్‌లోడ్ చేయడానికి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ నుండి వచ్చిన ట్రాక్టర్ వాహనం, హైడ్రా వాహనం, ట్రాక్టర్ ట్రాలీ కింద, హైడ్రా వాహనం లోపల సుమారు 170 కిలోల ఇనుప స్క్రాప్ మెటీరియల్‌లను దాచిపెట్టినట్లు కనుగొనబడింది. దొంగతనం చేసి ఎన్టీపీసి టౌన్‌షిప్ ప్రధాన ద్వారం పక్కన ఉన్న స్క్రాప్ షాపులో విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఈ మెటీరియల్‌లను అన్‌లోడింగ్ సైట్ నుండి రవాణా చేస్తున్నారు. ఆ ట్రాక్టర్,హైడ్రా స్క్రాప్ దుకాణంలోకి అన్‌లోడ్ చేయడానికి చేరుకున్నప్పుడు,పొదల దగ్గర దాక్కున్న క్రైమ్,ఇంటెలిజెన్స్ వింగ్ సిబ్బంది దొంగిలించబడిన సామాగ్రితో పాటు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో,మిస్టర్ ఎ.సతీష్ - ట్రాక్టర్ డ్రైవర్, ఎలిని ఇంజనీరింగ్ వర్క్స్, మిస్టర్ గుడ్డు కుమార్ సింగ్ కబీర్ అన్సారీ క్రేన్ ఆపరేటర్, న్యూ టెక్ ఇంజనీరింగ్‌కు చెందిన వారు సంయుక్తంగా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్టీపీసి టౌన్‌షిప్ నుండి స్క్రాప్ వస్తువులను లోడ్ చేశారని వెల్లడైంది. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు,రెండు వాహనాలు,స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి అవసరమైన చర్య కోసం ఎన్టీపీసి నిర్వహణకు అప్పగించారు.

## తీర్థప్రసాదాలు ,అన్నదానం

- ముఖ్య అతిథులుగా ఎస్ఐ

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి:**



రామగుండం కాశి విశ్వేశ్వర ఆలయంలో,గణేష్ మండపం ప్రత్యేక కుంకుమార్చన పూజలు అన్నప్రసాద తీర్థప్రసాదాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అయ్యగారు విజయ్ చారి,ఆలయ కమిటీ చైర్మన్ కొంక సాయి,దాసరి నరేష్ జర్నలిస్టు గూడూరు లవన్ కుమార్, ముఖ్య అతిథిగా రామగుండం ఎస్సై గుండేటి సంధ్యారాణి,అన్నదాన ప్రసాదంలో దాతలు మురళి శర్మ అయ్యగారు, మార్వాడి నవీన్, నాయకులు స్థానిక మాజీ కార్పొరేటర్లు, ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.




## కుంకుమ పూజ కార్యక్రమం

**టీ మీడియా,ఆగస్టు29,మేడ్చల్ :**

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డు చర్చి గాగిలాపూర్ శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మహిళలచేకుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈపూజలో మహిళలు, అందరుపాల్గొని కుంకుమపూజాచేయడం జరిగింది. ఈకా ర్యక్రమలో శ్రీ సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ వెస్ట్ మండల్ జోన్ స్థాయి టోర్నమెంట్


- పాల్గొన్న జిల్లా విద్యాధికారి మాధవి

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి:**

ఉమ్మడి రామగుండం (పాలకుర్తి అంతర్గాం రామగుండం ఈస్ట్ వెస్ట్) మండల్ జోన్ స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ స్థానిక జెడ్పిహెచ్ఎస్ జ్యోతి నగర్ రామగుండంలో,జిల్లా విద్యాధికారి మాధవి ముఖ్య అతిథులుగా విచ్చేసిప్రా రంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో క్రీడాకారులు ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారుని చికిత కెనడాలో జరిగిన వరల్డ్ ఛాంపియన్ గెలుచుకోవడం,రావడం ఆమె మన జిల్లా వాసి కావడం మనకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలల్లో పిల్లలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం మాట్లాడుతూ...క్రీడలు విద్యార్థి దశలో ఎంతో అవసరమని,క్రీడాకారులకు శారీరక మానసిక తో పాటు దేశానికి ఉపయోగపడే సైనికులుగా తయారవుతారని,కంప్లీట్ చేయండి పిల్లల్లో ఉన్న ని కూడా శక్తి బయటకు వస్తుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ...క్రీడలలో జిల్లా క్రీడాకారులను అన్ని స్థాయిలలో ముందుకు తీసుకుపోవడానికి వ్యాయామ ఉపాధ్యాయులందరూ కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాధికారి విమల,అంతర్గాం విద్యాధికారి ఏకాంబరం, పేట సంగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేందర్,రమేష్, పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్ ఆత్మహత్య

**టీ మీడియా, ఆగస్టు 29, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రామ్ నగర్ కు చెందిన చెరువుశెట్టి సతీష్ వయసు (40) సతీష్ 108 అంబులెన్స్ డ్రైవర్, అతనికి గత 15 సంవత్సరాల క్రితం వెంకటలక్ష్మి తో వివాహం అయింది వీరికి ముగ్గురు సంతానం. మృతుడి తల్లి చెప్పిన వివరాల ప్రకారం తన కొడుకుకు, కోడలికి మనస్పర్థలు రావడంతో మూడు సంవత్సరాల నుండి వేరువేరుగా ఉంటున్నారు. అప్పటినుండి కొడుకు తరచూ మద్యం సేవించి ఇంటి దగ్గర నేను చనిపోతా అని అనేకసార్లు అంటే కుటుంబ సభ్యులం మందలించి చెప్పామని. అప్పటినుండి మనస్థాపానికి గురై శుక్రవారం తాను ఉంటున్న ఇంటి బెడ్ రూమ్ తలుపులు పెట్టి ఉండగా, తల్లి కిటికీ నుంచి చూడగా తన కొడుకు సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఒంటరితనం భరించలేక జీవితం మీద విరక్తి చెంది తనకు తాను ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి ఇచ్చిన దర్యాప్తు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## పార్లమెంటులో యూరియా సమస్యపైచర్చ

- ఎంపీ.గడ్డం వంశీకృష్ణ

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి :**



ప్రెస్ క్లబ్ మీడియా సమావేశం లో పలు విషయాలు వెల్లడించారు. సమావేశం లో మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని,తెలంగాణకు వచ్చే కోటాను పూర్తిస్థాయిలో అందించాలని కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తొమ్మిది లక్షల టన్నుల యూరియా కు గాను నాలుగున్నర లక్షల టన్నులను మాత్రమే ఇచ్చారు,విదేశాల నుండి రావలసిన 30 లక్షల టన్నుల యూరియా రాలేదని మంత్రులు తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల మూలంగా విదేశీ నుండి యూరియా రావడం లేదు,తెలంగాణ రాష్ట్రానికి 50 వేల టన్నుల యూరియాను అందించడం జరుగుతుందని నడ్డా ఒప్పుకోవడం జరిగిందని, వచ్చే వారం పది రోజుల్లో 25 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి అందిస్తామని చెప్పారు. ఇప్పటికే రామగుండం ఎరువుల కర్మకారాన్ని సందర్శించి కర్మకారంలో ఏర్పడిన లోపాలను తెలుసుకోవడం జరిగిందని,కర్మగారంలో తలెత్తిన లోపాలను సవరించి ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యంతో ప్లాంట్ లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని కేంద్ర మంత్రులకు వివరించడం జరిగింది. దేశ ప్రధాని గ్రౌండ్ లెవల్ లోకి వచ్చి ఫ్యాక్టరీలో జరిగే లోపాలపై సమగ్ర విచారణ జరిపించాలని,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని,రామగుండం విమానాశ్రయంపై ఇప్పటికే కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. రామగుండం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నాం అని, రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని, పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి సహాయం కావాలన్న అధికారులను ప్రజాప్రతినిధులకు సమాచారం అందించంచాలని అన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్

**టీ మీడియా,ఆగస్టు 29,రామగుండం ప్రతినిధి:**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రూ.1 కోటి 97.50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు ఎన్ టి పి సి ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో ఇందిరమ్మ కాలనీ,అన్నపూర్ణ కాలనీ,కృష్ణనగర్,శ్రీనగర్ కాలనీ, మల్కాపూర్, ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో చేపట్టబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సోషల్ మీడియా డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి%-%సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో,రామగుండం నియోజకవర్గంలో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందిస్తూ,ప్రజల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు,తదితరులు ఉన్నారు.





## ఘనంగా మల్లు సూర్య విక్రమ్ ఆదిత్య జన్మదిన వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 29, ముదిగొండ :**

ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని తనయుడు రాష్ట్ర యువ నాయకుడు మల్లు సూర్య విక్రమ్ ఆదిత్య పుట్టినరోజు వేడుకలు ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చాక్లెట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని కాశయ్య, ఎడవల్లి గ్రామ పెద్దలు ఎరకల శివ, సోషల్ మీడియా వీరబాబు,జైపాల్, పరికపల్లి ఉప్పలయ్య,గుంజులూరి పేరయ్య, పాదర్తి కోటయ్య, దొంతగాని రామయ్య, యువ నాయకులు ప్రసాద్, వల్లాల మధు, గుండు ప్రభాకర్, కృష్ణ, సలీం, పాషా, సైదులు, మస్తాన్, రాంప్రసాద్, వెంకటరాజు, నాగరాజు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తరాఖండ్‌లో...

## మళ్లీ క్లౌడ్ బరస్ట్

### అనేక మంది గల్లంతు

**టి మీడియా, ఆగస్టు 29,ఉత్తరాఖండ్:**

దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. తాజాగా ఉత్తరాఖండ్‌లో మరోసారి మేఘ విస్ఫోటం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు. చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్‌లోని అలకనంద, మందాకిని



నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగర్ధార్, తలాజ్?మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ జిల్లాల్లోని పాఠశాలలను మూసివేశారు.

**స్పందించిన సీఎం**

ప్రస్తుతం పరిస్థితులపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘ విస్ఫోటం కారణంగా అనేక కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయని తెలిపారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెప్పారు. 'స్థానిక పరిపాలన యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలును కొనసాగిస్తోంది. ఈ విషయంలో నేను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాను. విపత్తు నిర్వహణ కార్యదర్శి, జిల్లాకలెక్టర్లతో మాట్లాడి సహాయక చర్యలు సమర్థవంతంగా సాగేందుకు సూచనలు ఇచ్చా ప్రతి ఒక్కరి సురక్షిత కోసం బాబా కేదార్‌ను ప్రార్థిస్తున్నాను' అని సీఎం ధామి ఎక్స్?లో పోస్ట్? చేశారు. కాగా, వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు పేర్కొన్నారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని చెప్పారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

# గోదావరి మహోగ్ర రూపం



## కాళేశ్వరం 85 గేట్లు ఎత్తి, నీరు విడుదల

**టి మీడియా, ఆగస్టు 29 , కాళేశ్వరం :**

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గోదావరి మహోగ్ర రూపం దాల్చింది. గోదావరి నదిపై నిర్మించిన ప్రాజెక్టులలో భారీగా వరదనీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. ఇదే పరిస్థితి రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో నెలకొంది. గోదావరి పరివాహక ప్రాంతాలు వరద నీటిలోకి జారుకుంటున్నాయి. అధికారులు ఆ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రాజెక్టుల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. అలాగే పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజ్?కు అదేస్థాయిలో వరద వస్తోంది. వచ్చిన నీటిని వచ్చినట్లుగా గేట్లు ఎత్తి దిగువ విడుదల చేస్తున్నారు.

**కాళేశ్వరానికి భారీగా వరద నీరు**

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం భారీగా పెరుగుతుంది. జయశంకర్? భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తుంది. తెలంగాణ, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి భారీగా వరద వస్తుంది. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద జలకళ సంతరించుకుంది. కాళేశ్వరంలో జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్లపై గోదావరి, ప్రాణహిత నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 12,350 మీటర్ల మేర నీటిమట్టం నమోదు అయింది. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీకి వరద పెరిగింది. భారీ వర్షాలతో గోదావరికి ఎగువ నుంచి ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి 9,71,880 క్యూసెక్కుల మేర ప్రవాహం వస్తుండటంతో 85 గేట్లు ఎత్తి దిగువకు అంతే మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.

**సుందిళ్ల బ్యారేజీ 74 గేట్లు ఎత్తివేత**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం వద్ద నిర్మించిన సుందిళ్ల(పార్వతి)బ్యారేజ్?కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. పార్వతీ బ్యారేజ్?కు వస్తున్న వరద ఇన్?ఫ్లో 8,50,230 క్యూసెక్కులు కాగా అదే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు 74 గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు. గోదావరి పరివాహక ప్రాంతమైన మంథని మండలం ఖాన్? సాయిపేట్?, ఖానాపూర్?, ఎక్లాస్?పూర్?, మంథని, విలోచవరం, పోతారం ఉప్పట్ల గ్రామాలలో గోదావరి ప్రవాహానికి వందల ఎకరాల్లో వరిపంట, ప్రత్తి పంటలు నీటిలో మునిగిపోయాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బొగ్గు ఉత్పత్తికి ఆటంకం**

అలాగే ఓసీపీ-1, ఓసీపీ-2లలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఓబీ మట్టి తవ్వకాలలో వర్షం కారణంగా భారీగా నీరు చేరి పనులకు ఆటంకం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. ఇంకో రెండు రోజులు ఇలానే భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### యూరియా సరఫరాలో...

# ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

**టి మీడియా, ఆగస్టు 29 ,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. పోర్టుల నుండి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయాలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇవాళ(శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.






# కనీస వేతనాలు ఇవ్వాలి

- 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి
- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**టీ మీడియా, ఆగస్టు 29, కొత్తగూడెం :** కార్మికులకు కనీస వేతన విధానాన్ని అమలు చేయకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట షాప్ ఎంప్లాయీస్, పెట్రోల్ బంక్ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికులు, బేకరీ కార్మికులు, స్వచ్ఛమిత్ర కార్మికులు, ఆటో డ్రైవర్లు, క్యాజువల్ కార్మికులు, వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, వివిధ రంగాల్లో రోజువారి వేతనంతో పని చేస్తున్న కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు అతి తక్కువ వేతనాలతో జీవితాన్ని వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేక అనారోగ్య పాలవుతున్న కార్మికులను సంబంధిత యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు. నెలకు 30 రోజులు పని చేస్తున్నారని, ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వడం లేదని, అట్టి యాజమాన్యాలపై సంబంధిత కార్మిక శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. . అనంతరం జిల్లా కార్మిక శాఖాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రవి కుమార్, జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్య , జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేశ్, తాళ్లపల్లి కృష్ణ, నిమ్మల మధు, లిక్కి బాలరాజు, వివిధ రంగాల కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### బిహార్‌లో మూడు లక్షల మందికి

# ఈసీ నోటీసులు..

ఆరోపిస్తోంది. ఈ వాదనలను విపక్షాలు ఖండిస్తున్నాయి. నిత్యం వరద ముప్పు ఎదుర్కొనే ఇక్కడి ప్రజలు నిరక్షరాస్యులని, వరదల్లో తమ డాక్యుమెంట్స్‌ను పోగొట్టుకుని ఉండొచ్చని చెబుతున్నాయి. ఇక ఎస్ఐఆర్ నిబంధనల ప్రకారం, ఈఆర్ఓ/ఏఈఆర్ఓ ఆదేశాలు లేకుండా ముసాయిదా జాబితా నుంచి ఏ పేరును తొలగించేందుకు వీలు లేదు. అనుమానిత ఓటర్ల పేరును జాబితాలో చేర్చడంపై లిఖిత పూర్వక అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడే ఈసీ అధికారులు సాధారణంగా దర్యాప్తు చేస్తారు. ఈసారి మాత్రం దరఖాస్తుల పరిశీలన దశలోనే పలు అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. ముసాయిదా జాబితాలోని వ్యక్తుల పేర్లు, అడ్రస్‌లు, ఇతర వివరాలకు, వారు సమర్పించిన ఆధార్, ఇతర డాక్యుమెంట్స్ వివరాలకు మధ్య వ్యత్యాసాలు కనిపించాయని అన్నారు. ఈసారి 7.24 కోట్ల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయి. వీటి పరిశీలన జరిగే కొద్దీ మరింత మందికి నోటీసులు వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# నేటినుండి అసెంబ్లీ సమావేశాలు

### భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

సాధ్యమైనంత త్వరగా అందించాలి. శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని గౌరవ సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలి. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని స్పీకర్ పేర్కొన్నారు. కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలి అని సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ%ౌ% సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతాం. సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.

### 794 ప్రాంతాల్లో...

# 1,039 కి.మీ దెబ్బతిన్న రోడ్లు

ఉమ్మడి కరీంనగర్? జిల్లాలోని మల్లాపూర్? మండలం గొర్రెపల్లి వద్ద కల్వర్టుపై నుంచి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో జగిత్యాల-ఖానాపూర్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అందాపూర్-కల్లూరు ప్రధాన రహదారి కోతకు గురై పెద్ద బుంగ ఏర్పడింది. మెదక జిల్లాల్లోని హావేలీ ఘన్?పూర్ మండలంలోని దూప్‌సింగ్‌తండా, రాజిపేట, గాజిరెడ్డిపల్లి, బురుగుపల్లి, వాడి, సర్దన, కొత్తపల్లి గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మేరకు మూడు రోజులుగా అంధకారంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని బీబీపేట చెరువు కట్టకు గండి పడటంతో మెదక్ జిల్లాకు ముప్పు ఉండటంతో నస్కల్, రాంపూర్, నందగోకుల్, సుద్దాలపూర్ గ్రామస్థులను పునరావాస కేంద్రాలకు తరలింపు చేస్తున్నారు.

### గొలుసు కనిపిస్తే చాలు...

# కొట్టేస్తాడు

- ఈ చైన్ స్నాచర్ రూటే సెపరేటు
- నిందితుడిని పట్టుకున్న పోలీసులు




**టీ మీడియా, ఆగస్టు 29, వరంగల్ :** రోడ్లపై ఒంటరిగా తిరిగే మహిళలే అతని లక్ష్యం. ద్విచక్రవాహనంపై వారిని అనుసరిస్తాడు. సరైన సమయం చూసుకుని అతివల మెడల్లోంచి బంగారు గొలుసులను చాకచక్యంగా కొట్టేస్తాడు. బాధితులు తేరుకుని అరిచేలోగా మాయమైపోతాడు. అతడే వరంగల్?కు చెందిన గొలుసు దొంగ హరీశ్?. ఇప్పటివరకు వరంగల్? కమిషనరేట్? పరిధిలోనే 10కి పైగా చైన్? స్నాచింగ్?లకు పాల్పడ్డాడు. ఇప్పుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి 237 గ్రాముల బంగారం, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో జైలుకెళ్లొచ్చిన ఈ ప్రబుద్ధుడు మాత్రం తన తీరును మార్చుకోకుండా చైన్? స్నాచింగ్?లకు పాల్పడ్డాడు.

### జల్సాలకు బాగా అలవాటు పడి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హనుమకొండ పట్టణంలోని రెడ్డి కాలనీలో హరీశ్? నివాసం ఉంటున్నాడు. డిగ్రీ వరకు చదివిన అతడు హైదరాబాద్?లో ఓ సిమెంట్? కంపెనీలో పని చేస్తుండేవాడు. తోటి ఉద్యోగి ఇంట్లో బంగారు గొలుసును అపహరించి గతంలోనే జైలుకు వెళ్లివచ్చాడు. బెయిల్?పై బయటకు వచ్చిన అతడి తీరు మాత్రం మారలేదు. జల్సాలకు బాగా అలవాటు పడిన అతడు సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్స్? చేయడం మొదలుపెట్టాడు. ఒంటరిగా వచ్చే మహిళలే లక్ష్యం : ఎక్కడైనా ద్విచక్రవాహనం దొంగతనం చేయడం, దాని సహాయంతో గొలుసు దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నాడు. ఒంటరిగా బయటకు వచ్చే మహిళలనే లక్ష్యంగా చేసుకుంటూ పుస్తెలతాడు, బంగారు గొలుసు, ఇతర ఆభరణాలు వంటివి కొట్టేస్తుండేవాడు. చూస్తుండగానే మహిళల కళ్లుగప్పి వారి మెడల్లోని గొలుసులను కొట్టేసేవాడు.

### ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు హరీశ్? 10కి పైగా గొలుసు దొంగతనాలు చేశాడు. కేయూ, రాయపర్తి, సుబేదారి, కాజీపేట, హసన్ పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్లలో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతికతను ఉపయోగించి నిందితుడిని పట్టుకున్నారు.

### ప్యాక్స్ కేంద్రాల ద్వారా...

# యూరియా సరఫరా

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అవకతవకలు జరిగితే స్పాట్ లో సస్పెండ్



**టీ మీడియా, ఆగస్టు 29, కూసుమంచి (ఖమ్మం) :** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగాలిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచి పోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాకు వచ్చే యూరియా స్టాక్ ఇప్పటి వరకు 60 శాతం మార్కెట్ ద్వారా వ్యవసాయ సహకార సొసైటీలకు, 40 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించి రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మంత్రి ఆదేశాలు మేరకు పాలేరు నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇక నుంచి ప్యాక్స్ ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ప్యాక్ సొసైటీ పరిధిలో అవసరమైన మేర సబ్ సెంటర్లను అదనంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న భూమికి తగ్గట్లుగా అవసరమైన ఎరువుల స్టాక్ అందుబాటులో పెట్టాలని, పోలీసుల భద్రతతో ఎకరానికి ఒక బ్యాగ్ చొప్పున రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు పరిశీలించి నేరుగా యూరియా పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు అన్నగా సీఎం రేవంత్ రెడ్డి

### -మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**టి మీడియా,ఆగస్ట్ 29,ములుగు:** గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు, 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, వెంకటాపూర్ మండలం జవహర్ గ్రామంలోని మాడల్ పాఠశాలలో 4.5 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, దుంపిల్ల గూడెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన, పస్రా గ్రామం లో 55 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత రోడ్లు కాలువలను, పస్రా గ్రామం లో ఓల్డ్ బోర్డ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంధర్భముగా చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీలలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల కి సెల్ ఫోన్స్ మంత్రి సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.